# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి

## నిబంధన నం. 4/2014

## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అనుకూలానుసరణ) నిబంధన, 2014

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రం రెండవ భాగంలో నవంబరు 29, 2014న ప్రచురించబడినది)**

విద్యుత్ చట్టం, 2003 (కేంద్ర చట్టం 36/2003)లోని పరిచ్ఛేధం (సెక్షను) 181 ద్వారా ఒసగబడిన అధికారాలనూ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం, 1998 (రాష్ట్ర చట్టం 30/1998), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014 (కేంద్ర చట్టం 6/2014) ద్వారా ఒసగబడిన అధికారాలతో సహా ఇంతవరకూ ప్రాధికారమీయబడిన ఇతర అధికారాలన్నింటినీ వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఇందుమూలంగా ఈ క్రింది నిబంధనను జారీ చేయడమైనది:

1. **సంగ్రహ నామము, ప్రారంభము :**

   (i) ఈ నిబంధనను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అనుకూలానుసరణ) నిబంధన, 2014 అని పిలువవచ్చును.

   (ii) ఈ నిబంధన, 01-08-2014 వ తేదీ నుండి అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జి.ఓ.ఎమ్.ఎస్.నం.35, ఇంధన (పవర్.3) శాఖ, తేదీ 01-08-2014 ప్రకారం జారీ చేసిన అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఏర్పాటు చేయబడిన తేదీ అనగా 01-08-2014 నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలిచే చేయబడి మనుగడలో ఉన్న అన్ని నిబంధనలు, దాని అన్ని నిర్ణయాలు, ఆదేశాలు లేక ఉత్తరువులూ మరియు మండలిచే జారీచేయబడిన అన్ని అనుమతులూ మరియు ఆచరణీయ ఆదేశాలు మనుగడలోనూ, అమలులోనూ ఉంటూ, అవి ఇక నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంతవరకూ వర్తిస్తాయి మరియు సమర్ధ ప్రాధికారంచే అవి తగువిధంగా మార్పు చేయబడే వరకూ, రద్దు చేయబడేవరకూ లేక సవరించబడే వరకూ అమలులో కొనసాగుతాయి.

(మండలి ఆదేశాల మేరకు జారీ చేయబడినది)

హైదరాబాదు
26-11-2014

**డా. ఏ. శ్రీనివాస్**
మండలి కార్యదర్శి (ఇన్-చార్జి)

**గమనిక:** నిబంధన యొక్క ఈ తెలుగు అనువాదము ప్రజా సౌకర్యం నిమిత్తం చేసిన స్వేచ్ఛానువాదం మాత్రమే. అధికారిక పాఠం కాదు.